# ‘పల్లా’ గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం

- **జరిగిన అభివృద్ధిని తెలుపుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న నాయకులు**
- **‘పల్లా’కు భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకెళుతున్న శ్రేణులు**



3వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు

జనగామ చౌరస్తా, నవంబర్ 13 : బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీ ఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 30 వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, నీల శ్రీజ, పాక రమ, గుర్రం భూలక్ష్మీనాగరాజు, మల్లిగారి చంద్రకళారాజు, పేర్ని స్వరూప, మారబోయిన పాండు, జూకంటి లక్ష్మి, కర్రె శ్రీనివాస్, బాల్దె కమలమ్మ, సమద్, ముస్త్యాల దయాకర్, బొట్ల శ్రీనివాస్‌తో ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి నేతృత్వంలో బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరువకావడంతో మూడో సారి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టడానికి పట్టణ ఓటర్లు ఆసక్తి చూపుతున్నారని ఆ పార్టీ నాయకులు తమ హర్షం వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించడానికి బీఆర్‌ఎస్ శ్రేణులు అహర్నిశలు శ్రమిస్తున్నారు.

**పల్లా గెలుపు అభివృద్ధికి మలుపు..**

జనగామ రూరల్ : జనగామ సమగ్ర అభివృద్ధి సాధించాలంటే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. సోమవారం మండలంలోని శామీర్‌పేట గ్రామంలోని కాళోజీ చౌరస్తాలో పల్లా గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లాను అధిక మెజార్టీతో గెలిపించుకుని జనగామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తెల్జీరు ఉప్పలయ్య, తొట్టె నర్సింగ్, ఉదయ్, తాండ్ర సాల్మాన్, రవన్న, భాస్కర్, సతీశ్, ఇరుగు సిద్ధులు, కుమార్ పాల్గొన్నారు.

**పల్లా గెలుపునకు కృషి...**

బచ్చన్నపేట : జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపునకు తనవంతు కృషి చేస్తామని నక్కపిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, వీఎస్సార్ .నగర్ బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాలియ చిట్టిబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామకు అభ్యర్థిగా రావడం మన అదృష్టమన్నారు. నియోజకవర్గంలోని నక్కపిట్టల కులస్థులను ఏకం చేసి కారు గుర్తుకే ఓటేసేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట వీఎస్సార్.నగర్ సర్పంచ్ కోనేటి స్వామి తదితరులు ఉన్నారు.

**కేసీఆర్ పాలనలోనే తండాల అభివృద్ధి**

నర్మెట : తండాల అభివృద్ధి సీఎం కేసీఆర్ పాలనలోనే జరిగిందని నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్ననాయక్ అన్నారు. మండలంలోని మల్కాపేట, కొత్తతండా, మనుబోతుల తండా, రామచంద్రుతండాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గుగులోత్ సంతోష్‌నాయక్, బోడ అశోక్, ఇస్లావత్ మధు, భాస్కర్, మహేందర్, భూక్యా జానీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



జనగామ రూరల్ : శామీర్‌పేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కళింగరాజు



నర్మెట : ప్రచారం చేస్తున్న నాయకులు



20వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం

## వార్డుల్లో హోరెత్తుతున్న ప్రచారం

జనగామ, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, గులాబీశ్రేణులు ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఇంటింటికీ వెళ్లి మహిళలను కలిసి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీఆర్‌ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన వివిధ కొత్త పథకాలు, రైతుబంధు, పింఛన్ల మొత్తం పెంపు వంటి అంశాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజలు, మహిళలు, లబ్ధిదారుల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నది. సోమవారం 17, 20, 3వ వార్డులో బీఆర్‌ఎస్ నాయకులు ఏనుగుతల సోమేశ్వర్, దామెర మల్లికాంబ, కౌన్సిలర్ సుధా సుగుణాకర్‌రాజు, వార్డు అధ్యక్షులు అబ్బాస్, కార్యదర్శి బుచ్చయ్య, నాయకులు అంబటి రాజయ్య, ఖాదర్, అంజజీ, బక్క రవి, వార్డ్ ఇన్‌చార్జి రాజేశ్ ఇంటింటా ప్రచారం చేశారు. 20వ వార్డులో కౌన్సిలర్ జూకంటి లక్ష్మి శ్రీశైలం ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దామెర రాజు, ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ నాగులపల్లి శ్రీశైలం, మార్కెట్ మాజీ డైరెక్టర్ చిన్నం నర్సింహులు, నోముల శ్రావణ్ పాల్గొన్నారు.



3వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ కౌన్సిలర్ సుధ

# వెలుగుల సంబురం

- **వైభవంగా దీపావళి పండుగ**
- **వ్యాపార, వాణిజ్య కేంద్రాల్లో లక్ష్మీ పూజలు**

జనగామ, (నమస్తే తెలంగాణ) నవంబర్ 13 : కాకరపొత్తుల కాంతులు.. చిచ్చు బుడ్ల వెలుగులు.. రయ్..రయ్ మంటూ మిరుమిట్లు గొలిపే తారా జువ్వల సందడితో ఆదివారం జిల్లా ప్రజలు దీపావళి సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయాలకు వెళ్లి ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు పటాకులు కాలుస్తూ పిల్లలు, పెద్దలు సంబురాలు జరుపుకున్నారు. వాణిజ్య, వ్యాపార సముదాయాలు, గృహాల్లో లక్ష్మీపూజలు చేశా రు. కొందరు ఆదివారం కేదారీశ్వర వ్రతం జరుపుకోగా మరి కొందరు సోమవారం జరుపుకొన్నారు.

**కార్తీక మాసం ప్రారంభం**

కార్తీక మాసం మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఆలయాల్లో ప్రత్యేక పూజల కోసం సిద్ధం చేశారు. నెలరోజులపా టు భక్తులు ఉపవాస దీక్షలతో భోళాశంకరుడు, విష్ణుమూర్తిని అత్యంత భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. ఈ మేరకు జిల్లాలోని శైవక్షేత్రలతోపాటు విష్ణు ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి పూజా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. పాలకుర్తి సోమేశ్వరస్వామి, కొడువటూరు సిద్ధేశ్వరాలయం, చీటకోడూరు పంచుకోసు రామలింగేశ్వర మల్లికార్జునస్వామి తదితరల ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**రద్దీగా బస్, రైల్వే స్టేషన్..**

దీపావళి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వచ్చిన వారంతా తిరుగు పయనం కావడంతో సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం, రైల్వేస్టేషన్ సందడిగా కనిపించింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ జనగామ డిపో అధికారులు అదనపు బస్సులను నడుపుతున్నారు.

**ఘనంగా దీపావళి వేడుకలు..**

బచ్చన్నపేట : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా దీపావళి వేడుకలు ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో లక్ష్మీపూజలు చేశారు. అనంతరం కేదారీశ్వర నోములు నోచుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా పటాకులు కాల్చారు. ప్రతి ఇంటిని రంగురంగుల లైట్లతో అందంగా అలంకరించారు. సోమవారం సైతం ప్రజలు కేదారీశ్వర నోములు నోచుకున్నారు. వెలుగు దివ్వెల దీపావళి పండుగ ప్రశాంతంగా, ఆనందంగా, సంతోషంగా జరిగింది. ప్రతి ఇళ్లు బంధుగణంతో కళకళలాడింది.



బచ్చన్నపేటలో పటాకులు కాలుస్తున్న చిన్నారి

## నేడు బచ్చన్నపేటలో ‘పల్లా’ ప్రచారం

బచ్చన్నపేట, నవంబర్ 13 : మండలంలోని పలు గ్రామాల్లో నేడు(మంగళవారం) జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నారని మండల పార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడపగడపకూ ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి రాజేశ్వర్‌రెడ్డి నేడు ఉదయం 9–30 గంటలకు పడమటికేశ్వాపూర్, 11గంటలకు నాగిరెడ్డిపల్లి, ఒంటి గంటకు గంగాపూర్, సాయంత్రం 4గంటలకు నక్కవానిగూడెం, 5గంటలకు సదాశివపేట, 6గంటలకు నారాయణపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపడుతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, ఆర్బీఎస్ కోఆర్డినేటర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, పార్టీ ముఖ్యనేతలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



వడ్లకొండలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో ‘పల్లా’

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

జనగామ రూరల్ : కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన 50మంది కార్యకర్తలకు ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ బీఆర్‌ఎస్ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం

**‘పల్లా’కు మద్దతు తెలిపిన ముస్లింలు**

బచ్చన్నపేట, నవంబర్ 13 : తమ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీఆర్‌ఎస్‌కు, జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఆయన గెలుపే లక్ష్యంగా పాటు పడుతామని ముస్లిం మైనార్టీలు ప్రకటించారు. ఆదివారం జనగామలో నిర్వహించిన మైనార్టీల సమావేశానికి వెళ్లే క్రమంలో బచ్చన్నపేటలో వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సుమారు ఐదు వందల మంది ఏకధాటిగా వారి నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ముస్లింలు, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారన్నారు. జనగామ నుంచి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, నాయకులు అజీం, జావీద్, కైసర్, సర్దార్, షాజోల్, జాకీర్, నయిమ్, ఇక్బాల్, సయ్యద్, ఫరీద్, సర్దార్, గోరెమియా, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి , నాయకులు జిల్లా సందీప్, సిద్ధిరాంరెడ్డి, గుర్రపు బాలరాజు, హరికృష్ణ, వినోద్, దస్తగిరి, సుధాకర్‌రెడ్డి, రఫిక్, బక్షూ పాల్గొన్నారు.



జనగామకు వెళ్తున్న ముస్లింలతో ఇర్రి రమణారెడ్డి